
అలవాటు ప్రకారం మేము హోటెల్ డీలక్స్‌లోకి ఎంటర్ అవుతూనే అవలి టేబుల్స్ దగ్గర్నుంచి రెండు కుర్చీలు లాక్కుని ఫాన్‌గాలి వస్తున్న టేబుల్ చుట్టూ కూర్చున్నాం. డీలక్స్ క్లాక్‌లో టైము సరిగ్గా తొమ్మిది. అప్పటికే వేసవి ఎండ తన అప్రతిమాన ప్రభావాన్ని తిరుపతి పుర వీధుల్లో ప్రసరిస్తోంది. రైల్వేస్టేషన్నుంచి డీలక్స్ హోటెల్ మహా అయితే ఓ ఫర్లాంగు దూరం వుంటుందేమో. కానీ ఆ మాత్రం నడిచేటప్పటికే మా పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది.



అన్వర్ ట్రేలో ఆరు గాజు గ్లాసులలో మంచి నీళ్ళు తెచ్చి పెట్టాడు. క్షణంలో అన్నీ ఖాళీ అయ్యాయి "ఈ రోజు కాట్పాడి ప్యాసింజరు యిన్‌టైమ్‌లో వచ్చినట్టుందే" పలకరింపుగా నవ్వేడు అన్వర్.

"ఏం యిన్‌టైమోలే. రోజూ ఈ ట్రైన్ జర్నీ తెగ బోర్ కొట్టేస్తోంది" కర్చీఫ్‌తో నుదుటపట్టిన చెమట తుడుచుకుంటూ అన్నాడు కె. యెస్. నాయుడు.

"అవునవును. కేటి రోడ్ నుంచీ యూనివర్శిటీకి రావాలన్నా నలభై నిమిషాలు పడుతుంది. మనం వుంటున్నది పల్లెటూరనే పేరేకాని టవున్‌కు రావాలంటే అరగంట కూడా పట్టడంలేదు. మరీ అర్థం లేకుండా మాట్లాడకు" నాయుడ్ని దులిపేశాడు నాగరాజు.

అన్వర్ టేబుల్ చుట్టూవున్న అందర్నీ ఓ సారి కలయజూచి "చే చాయ్ లావ్" అంటూ లోపలికెళ్ళి మరి రెండు నిముషాల్లో పొగలు గ్రక్కుతున్న టీ కప్పులు తెచ్చి పెట్టి బిల్ రాసి ప్రక్క టేబుళ్ళ వైపు కెళ్ళాడు.

"ఛీ. ఛీ! న్యూస్ పేపర్ ముట్టుకుంటే చాలు చేతులు కాలిపోతున్నాయ్. అర్జంటైనా యుద్ధ నౌకను ఇంగ్లండు ముంచేస్తే ఐదు వందలమంది మరణించారట. ఇరాన్, ఇరాక్‌లమధ్య మండుతున్న రావణునికాష్టం యిప్పట్లో ఆరే సూచన లేదు. అమృతసర్‌లో బిల్‌బల్లా అల్లర్లు. కలకత్తాలో మార్గ్ గొడవలు. తేలని అస్సాం విదేశీయుల సమస్య. రైలు ప్రమాదాలు లేని దినం లేదు! అస్సాంలో వరద తప్పదు. రాయలసీమలో కరువు తప్పదు. అబ్బబ్బ. ఆలోచించిన కొద్దీ నాకు మతిపోతోందనుకో "హిందూలో

హెడ్‌లైన్స్ చూస్తున్న రాజశేఖర్ పేపర్ మడిచి నా మీదకు విసిరేసి టీ కప్పును అందుకున్నాడు.

"ఆలోచించడం మానేయ్. లేకపోతే ముందు నీ తలకాదు. మా తల తిరిగేట్టుంది. వెధవ పొలిటిక్స్. అస్సలీ పేపర్ చదవమని ఎవరు నిన్ను కొట్టారు. తెల్లవారితే చాలు. మొదలుపెట్టేస్తావు నీ నస. ఇదుగో చెప్తున్నా. ఇకమీదట నీ చెత్త పొలిటిక్స్‌తో మమ్మల్ని బోర్ కొట్టించకు. నీకు తల తిరగడం తగ్గాలన్నా, ఆ అంటు వ్యాధి మాకు రాకపోవాలన్నా అదొక్కటే మార్గం" తన జోక్‌కు తానే నవ్వేస్తూ సిగరెట్టు ముట్టించాడు సురేంద్ర.

రాజశేఖర్ ఓసారి సురేంద్రకేసి తీవ్రంగా చూసి, ప్రక్కనే క్లీన్ చేస్తున్న బాయ్‌ని పిల్చి బయటనుంచి సిగరెట్లు తెమ్మని పురమాయించాడు.

"వన్ హండ్రెడ్ అండ్ ఫిఫ్టీ మినిట్స్‌లో వన్ హండ్రెడ్ అండ్ నైన్టీ రన్స్.... ఫోర్ సిక్సర్స్, ట్వంటీ నైన్ ఫోర్స్! ఈ టూర్‌లో మన గురుడు ట్రెమండస్ ఫార్మ్‌లో వుండాడు గురూ. ఈ దెబ్బకు ఇంగ్లండోళ్ళు దంగై పొయ్యుంటారు.వాడెవుడో ఒకే ఒక ఓవర్‌లో యిరవై ఎనిమిది రన్స్ యిచ్చేసినాడంట. వాడింక క్రికెట్ ఆడనవసరంలేదు. నిజమైన బవులర్ అయితే వాడు వురేసుకోవచ్చు"—స్పోర్ట్స్ కాలమ్ మాత్రమే చూచే రమేష్ దాదాపు బరస్ట్ అయిపోతూ అన్నాడు. సుధాకర్ పేపర్లోకి వంగి స్కోరు గమనించసాగాడు.

దాంతో రాజశేఖర్‌కు వొళ్ళు మండిపోయింది. నాకేసి, తిరిగి సురేంద్రకేసి చూపుతూ - "యింతకు ముందు వీడేందో నేను లోకంపోకడ చెప్తా వుండానని 'బోర్' అన్నాడు. యిప్పుడు వీళ్ళు చేసేదేంది? ఈ క్రికెట్ వల్ల దేశంలో ఎన్ని వర్కింగ్ అవర్స్ వేస్ట్‌అవుతున్నాయో తెలుసామీకు? యిప్పుడు నేనూ చెప్తావుండా. ఈ క్రికెట్ నాకు డేమ్ బోర్‌గా వుంది. ఆపేస్తారా, లేదా!" అంటూ రమేష్ దగ్గర్నుంచి పేపర్ లాక్కోడానికొక వ్యర్థ ప్రయత్నం చేశాడు.

"ఇదిగో. వాడెవుడో పొలిటికల్ లీడరూ, లేకపోతే క్రికెట్ ప్లేయరూ వచ్చి మీకు చేసే మేలేం లేదు. పేపర్‌లో మూడో పేజీలో ఎవరో కొత్త కుక్కర్స్ కంపెనీ వాడు, నువ్వు నలభై ఐదు పైసల సెల్ఫ్ ఎన్‌వెలప్డ్ కవర్ పంపితే చాలు, మంచి మంచి వంటలున్న పుస్తకం పంపిస్తాడట. ఆ పని చెయ్యండి." అన్నాడు నాయుడు.

"ఆ వంటలు ఆఫీసర్ల కాలనీల్లో గోళ్ళు గిల్లుకుంటా వుండే ఆడోళ్ళు పొద్దుపోకుండా వుంటే చేసుకునేందుకే. దేశంలో ముప్పాతికమంది తిండి లేక చస్తావుంటే వంటల పుస్తకమే మనకు తక్కువ." నాయుడు మాటల్ని తీసిపారేశాడు శేఖర్.

## ఇదీ బ్రతుకు

ఏదో
బతికేస్తున్నాం
రోజులు
గడిపేస్తున్నాం
ఏముంది
ఈ దేహాన్ని ఆవరించిన
ఇంద్రియాల కథ తప్ప—

ఇది నిజం కాదా
ఇతఃపూర్వమే ఎవరాడిన
మాటలో పునశ్చరణిస్తున్నాం
ఎవరో చేసిన ఎంగిలి చేతలే
మళ్ళీ మళ్ళీ చేస్తున్నాం
ప్రాప్త కాలజ్ఞతే
జీవితమై కూర్చుంది
చేతికి చిక్కిన క్షణమే
బ్రతుకై పోయింది

అయితే
ఎప్పుడో అప్పుడు
చెయిజారిన మాణిక్యంలా
ఒక గుర్తుతెలియని నిమిషం
ఎద లోతుల్ని కుదుపుతూ,
హిమగిరి శిఖర వీచికల్ని
ఉత్తుంగ భావ తరంగాల్ని
ఉజ్జ్వల జ్వాలత్తటిల్లతలా
దోచుకొస్తుంది.
అదే మరిన్ని వేల పడియలకు
ఊపిరి పోస్తుంది!

ఆంగ్ల మూలం :
—శ్రీనివాస్ రాయప్రోల్

తెలుగు సేత: 'అపార'

డీలక్స్‌లో మార్నింగ్ రద్దీ మామూలుగానే ఉంది. ఫేన్లు తిరుగుతున్నా వాక ప్రక్క వుక్కపోస్తూనే వుంది. మరో పది నిముషాల్లో మా మిత్రులందరూ వొక్కొక్కరుగా లేచి వెళ్ళిపోయారు. నాయుడు ఆర్టీసీలో పనిచేస్తాడు. నాగరాజు టిటిడి. హుజూర్ ఆఫీసుకెళ్ళాలి. రమేష్, సుధాకర్ ఆర్ట్స్ కాలేజీలో బీ. కామ్ చదువుతున్నారు. పోగా మిగిలింది నేనూ, రాజశేఖర్. యిద్దరం పోయి నెన్నెల్లో నే పీజీ కంప్లీట్ చేశాం.

మామూలుగా అయితే ప్రతి రోజూ జరిగే ఈ వాగ్యుద్ధాల్లో నేనూ మరింత యాక్టివ్‌గా పాల్గొనేవాణ్ణి కానీ, ఆ రోజు నా ధ్యాసంతా కల్పనమీదే వుంది. ఈరోజు మధ్యాహ్నం కల్పన మ్యాట్నీకి వెళ్తామంది. కాగా మరో రెండు గంటలు నేను డీలక్స్ లోనే గడపాలి. ఆపైన అక్కడే భోంచేసేస్తే మరో గంటలో మ్యాట్నీకి టైమ్ అవుతుంది. అందుకే నేను తనను రెండింటికి డీలక్స్ దగ్గర కలుసుకోమన్నాను. అంతదాకా నాకు కాలక్షేపానికి కార్బెట్ 'మాన్ యీటర్ ఆఫ్ రుద్రప్రయాగ్' వుంది. ఏ పుస్తకం లేకపోయినా హోటల్లోకి వచ్చిపోయే రకరకాల మనుష్యుల్ని జూస్తూ మరో రెండు గంటలు గడిపేయగలను. అంతకంటే సులభంగా మధ్యాహ్నం కల్పనతో మాట్లాడవలసిన మాటల్నిరిహార్సల్స్ చేసుకుంటూ రెండింటిదాకా భోజనం చెయ్యకుండా కూడా వుండిపోగలను.

అందరికీ చివరగా రాజశేఖర్ స్టేషన్‌కు బయల్దేరాడు. మళ్ళీ మా వూరికెళ్ళే ప్యాసింజరు పదకొండుకుంది. మధ్యాహ్నం యింటికెళ్ళి భోంచేసి మళ్ళీ ఐదుగంటల బండికి తిరుపతికి వస్తానన్నాడు. ఆ ఐదుగంటల బండే మరో గంటలో వెనుదిరుగుతుంది ఆ గంటలో రాజశేఖర్ చేసే రాచకార్యమేదీ లేదు. ఎక్కడా నింపాదిగా రెండుగంటలు గడపడం అతనికి పూర్తిగా చేతకానిపని. అతనికి "సర్వం బోరుమయం జగత్."

వెళ్తూ రాజశేఖర్ అడిగాడు "ఏం పని కోసం ఆగిపోతున్నావ్?"

"ఓ ఫ్రెండుని కలవాలి" అన్నాను నవ్వుతూ.

"బాయ్‌ఫ్రెండా, గర్ల్‌ఫ్రెండా" మళ్ళీ అడిగేడు శేఖర్.

"నీకెవరైతే బావుంటుంది?"

"బాయ్‌ఫ్రెండ్ కాదులే. గర్ల్‌ఫ్రెండే అయ్యుంటుంది. ఎవరు?"

"కల్పన అని...." నాన్నాను.

"కల్పిస్తున్నావా, ఆమె పేరు కల్పనా?" అంటూ రెండడుగులు ముందుకేసి మళ్ళీ "ఎన్ని గంటలకు రావచ్చు" అన్నాడు.

రెండు కావచ్చు నన్నాను "అంతదాకా బోర్ కదా. ఏం చేస్తావ్" అనుమానంగా అడిగాడు శేఖర్.నేను ప్రతిగానవ్వి కార్బెట్ పుస్తకం తెరిచాను.

ఆ పుస్తకం చదువుతూ నేను దాదాపు ఓ అరగంట సేపు రుద్రప్రయాగ్‌లో కార్బెట్ వెంట పులిని వేటాడిన అనుభూతి

# సాహితీ క్విజ్

1. 'రేవతి కొడుకు'—నవలా రచయిత ఎవరు ?
2. నాటకరంగానికి సంబంధించి తెలుగులో అత్యధికప్రామాణికశాస్త్రప్రచురణలు చేసినవ్యక్తి.
3. తెలుగులో ప్రామాణిక 'జీవిత చరిత్రలు' వ్రాసిన ప్రముఖుడు.
4. తెలుగులో ఈయనను మించిన బహుభాషా పండితులు లేరు.
5. 'పాతాళభైరవి' లాంటి చిత్రానికి కళాదర్శకుడైన ప్రముఖ రచయిత.
6. 'బాల నాగమ్మ' చిత్రానికి సంభాషణలు వ్రాసిన ప్రముఖ అభ్యుదయ రచయిత.
7. 'మృత్యుంజయులు' అనే నవలను వ్రాసిన ప్రముఖ చలనచిత్ర మాటల రచయిత.
8. 'అంపశయ్య' నవలా రచయిత.
9. 'కృష్ణశాస్త్రి కవులకు కవేకాని ప్రజలకు కవి కాదు' అన్నదెవరు.
10. 'మా కొద్దు ఈ తెల్లదొరతనం'—పాట వ్రాసిన రచయిత.

నిర్వహణ : —ఎమ్. డి. సౌజన్య

సమాధానాలు


1) మల్లాది వెంకటకృష్ణమూర్తి
2) శ్రీనివాస చక్రవర్తి
3) గొట్టిపాటి వెంకట సుబ్బయ్య
4) పుట్టపర్తి నారాయణాచార్యులు
5) మా గోఖలే
6) కొడవటిగంటి కుటుంబరావు
7) బొల్లిముంత శివరామకృష్ణ
8) నవీన్
9) శ్రీశ్రీ
10) గరిమెళ్ళ సత్యనారాయణ

పొందాను. కార్బెట్ చాలా అరుదయిన వ్యక్తి. ఒక వేటగాడికి యింత టి మానవత్వమా అనిపిస్తుంది. తాను వేటాడే పులిమీద కూడా క్రౌర్యం గానీ, కసిగానీ వ్యక్తపరచడు కార్బెట్. పగలంతా పులిపంజాకు గురిఅయిన పూర్లన్నీ తిరుగుతూ ప్రజలకు జాగ్రత్త చెప్పడమూ, రాత్రిళ్ళు వంతెనలవద్దా, రోడ్లు కలిసేచోట, నీటివాలుల్లో పులికోసం జాగారం చేయడమూ- ఇలా రోజుల తర బడి కనీసం ఊహించడానికి కూడా వీలు కాని ఏకాంత జీవనానికి అలవాటుపడ్డాడు కార్బెట్. ఒకసారైతే వరుసగా యిరవై ఎనిమిది రాత్రులూ, యిరవై ఎనిమిది పగళ్ళు అప్రమత్తంగా పులికోసం వేచా డట. ఆయన ఓపిక తల్చుకుంటే నాకా శ్చర్యం వేస్తుంది. ఓ పది నిముషాలు అలా చెరువుగట్టున నడిచొద్దామంటే 'అక్కడే ముంది, మియర్ బోర్' అనే మనుషుల్నే నేను రోజుల్లా చూస్తున్నాను మరి.

బహుశా మరే డిస్టర్‌బెన్స్ లేకపోతే కనీసం నేను మధ్యాహ్నం ఒంటిగంట దాకా పుస్తకం వదిలివుండను. కానీ గతకొద్ది నిముషాలుగా నా వెనుకగా కూచున్న కొంత మంది యువకులు సినిమా తారల అంతరం గిక జీవితం గురించి పట్టణంలో సినిమాల బాగోగుల్ని గురించి పెద్దపెట్టున మాట్లాడు కోవడంతో నాకామాత్రం వెసులుబాటు లేకపోయింది. ఏమాత్రం భేదాభిప్రాయం వచ్చినా వారు వొకరొన్నొకరు బూతులు తిట్టు కుంటున్నారు. నేను లేచి వారికి వీలయి నంత దూరంగా కూర్చొని గాంధీరోడ్‌లోకి చూడసాగాను.

ఎదురుగా వున్న బుక్‌షాపులో వారపత్రి కలు చచ్చి ఎండుతున్న చేపల్లా వ్రేలాడు తున్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా ఏర్‌కండి షన్డ్ బ్రాంచిలోకి అరుదుగా ఒకరిద్దరు వెళ్ళి వస్తున్నారు. అరటి, ద్రాక్ష, దోస. కరు బూజాపళ్ళు అమ్ముతున్నవారు గొడుగులు పెట్టుకుని వున్నారు. బాగా బలిసిన జర్సీ ఆవులు అమ్ముతున్నవాళ్ళ కన్నుకప్పి పళ్ళను తినేయడానికి శివుడిగుడి ముందు నందుల్లా కొలువుతీరి వున్నాయి. ఎండ అంతకంతకూ పెరిగిపోతోంది.

దాదాపు పన్నెండు గంటల ప్రాంతంలో అన్వర్. "మీకు ఫోను వచ్చింది" అన్నాడు. ఈ రోజు ట్రైన్‌కి వస్తాననీ, తనకోసం రెండుదాకా డీలక్స్‌లో వెయిట్ చేస్తానని చెప్పినమాట వాస్తవమే గానీ, ఇదేదో నా పర్మనెంటు రెసిడెన్సులా ఈవేళప్పుడు తాను ఫోను కూడా చేస్తుందని ఊహించక పోవడంతో కల్పన ఫోను చేసిందంటే మొదట కొంచెం ఆశ్చర్యపడ్డాను.




వార్డెన్ పర్మిషన్ ఇచ్చిందట. తను భవానీనగర్‌లో వాళ్ళ మామయ్యగారింటి కెళ్ళి అటుపై డీలక్సు దగ్గరకు వస్తానంది. సరేనన్నాను.

మళ్ళీ తనే "బోర్ కొడుతోంది కదూ" అంది. "అబ్బే అదేం లేదు" అనేసి నాలు క్కరచుకున్నాను.

"బడాయికి పోతున్నావ్"అంది కల్పన. నాకేం చెప్పాలో తోచలేదు.

"అయితే నేనొచ్చేదాకా అక్కడే వెయిట్ చెయ్యి. అప్పటికిగానీ నీకు బుద్ధి రాదు." ఎన్ని గంటలకు వస్తుందో చెప్ప కుండానే ఫోన్ పెట్టేసింది కల్పన. అప్ప టికిగానీ నాకు నేను చేసిన పొరబాటు అర్థం కాలేదు."మరో అయిదునిమిషాల్లో వచ్చేయ్. నువ్వు రాకుండా నాకిక్కడ డామ్ బోర్‌గా వుంది. ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా వచ్చేయ్" —యిల్లా కనుక నేను కొనసాగించి వుంటే కల్పన సజావుగా మాట్లాడి వుండేదే. కనీసం ఎన్నింటికి వస్తుందో కూడా చెప్పలేదే అని కాస్సేపు మధనపడ్డాను. తరువాత లేట్ అయ్యేట్టుంటే అదయినా చెప్పేదిగా అనుకుని కాస్త రిలాక్స్ అయ్యాను.

మరో పది నిమిషాల్లో భోంచేసి బయ టకు వెళ్ళడానికి రెడీగా కూచున్నాను. గాంధీ రోడ్డులో 'లంచ్ అవర్' రద్దీ కాబోలు ఎక్కువగానే వుంది. చెప్పులకు ఉంగరాలు వూడిపోతే కాళ్ళు లాగుతూ నడుస్తున్న వాళ్ళు, టపటపకొట్టుకుంటున్న హవాయి చెప్పులవాళ్ళు, మెరుస్తున్న బూట్లను టపటపలాడిస్తూ నడుస్తున్నవాళ్ళు నిప్పులమీద నడిచినట్టు పట్టిపాదాలతో రోడ్డుమీద పరుగెత్తుతున్నవాళ్ళు. సైకి

ళ్ళలో పోతున్న వాళ్ళు. గొడుగుల క్రింద పోతున్న వాళ్ళూ..రిక్షా టాపుల దబ్బారేకుల తళతళలుగా. ఊడిపోడానికి సిద్ధంగా వున్న ఆర్టీసీ బస్సుల డబడబలుగా. నల్లటి, నారింజ రంగు కార్ల మీది మిలమిలలుగా. ఆపాదమస్తకమూ కాలిపోతున్న పాద చారుల వొంటిమీది చురచురలుగా గాంధీ రోడ్డులోని జనప్రవాహంపై ఎండ ప్రతి ఫలిస్తోంది.

ఇంక కొద్ది నిముషాల్లో డీలక్స్ అనెక్స్ ముందు ఆగే రిక్షాలో కల్పన దిగబోతోందనే ప్రకటన నా అంతరంగ ప్రపంచంలో పదే పదే విన్పిస్తోంది. కన్పించిన ప్రతిస్త్రీలోనూ నాకు కల్పన పోలికలు కన్పించసాగాయి. పోతున్న ప్రతి రిక్షా ఆగేట్టుగా కన్పిస్తోంది. ఆగిన ప్రతి రిక్షాలోంచీ ఎవరో అమ్మాయి దిగుతున్నట్టే వుంది.

"ఏవిటోయ్. ఏదో కల్పనా జగత్తులో విహరిస్తున్నట్టున్నావ్"ఎవరో కుదిపినట్టయి సర్దుకు కూచున్నాను ఎదురుగా ఆంజనేయులూ. 'విఎమ్‌కె' పేరుతో వ్రాసే ఓ యువ కవీ. మధు అని ఓ మాధమాటిక్స్ రీసెర్చి స్కాలర్ వున్నారు. ఆంజనేయులు ఈ మధ్యనే కొన్ని కథలు వ్రాసేసి చాలా మంది దగ్గర రచయితగా గుర్తింపబడ్డాడు.

నేను "కల్పన" కోసం తీవ్రంగా నిరీక్షిస్తున్న సమయంలో వీరందరూ కల్పనా సాహిత్యం గురించి వాదోపవాదాలు కొనసాగించసాగారు. నేను మొహమాటానికి అప్పుడప్పుడు ఊకొడుతూ, వింటున్నట్టు నటిస్తూ చూపులు మాత్రం ద్వారం మీదనే వుంచి కూర్చున్నాను.

"ఐతే ఈ ఉక్కలో, ఈ మనుషుల త్రొక్కిడిలో ఏం చేస్తున్నట్టు మీరు" ఆంజనేయులు నన్ను నిలదీశాడు.

నాకు బోదిలేర్ మహాకవి వాక్యం గుర్తుకొచ్చింది. నవ్వుతూ "జనస్నానం చేస్తున్నాను" అన్నాను.

# మందార మకరందాలు

## అదును-పదును

అలిగి కూర్చోడమూ ఉంటుంది. అనునయించడమూ ఉంటుంది. ఒక్కొక్కప్పుడు అలక తీరితేగాని అనునయించే అవకాశం దొరకదు. మరొకప్పుడు అలక తనంతట తనే మటుమాయమైపోతుంది.

అలాంటి పరిస్థితిని కవి వర్ణిస్తున్నాడు.

పథిపథి శుకచంచూ చారురాభాంకురాణాం
  దిశిదిశి పవమానో వీరుధాం లాసకశ్చ ।
నరి నరి కిరతిద్రాక్ సాయకాన్ పుష్పధన్వా
  పురి పురి వినివృత్తా మానిని మానచర్చా ॥

మామూలు రోజుల్లో అయితే వాళ్ళావిడ కోపగించి వాడికి భోజనం పెట్టలేదనో, వీళ్ళావిడకి కోపం వొచ్చి వీణ్ణి సత్రంలోకి తరిమేసిందనో చెప్పుకునే కబుర్లుండేవి. ఈ ఫలానా రోజున ఎవడి భార్య కోపగించిందా అని ఎంత వెతికినా ఎవరూ కనపడలేదు.ఎందు వల్లనంటే-

"మార్గంలో ఎక్కడ చూచినా కొత్త చిగుళ్ళ మనోహర కాంతియే. ఏ దిక్కున చూచినా పూలతీగలచేత నాట్యం చేయించే మందమారుతమే. మనిషి మనిషి మీదా పూవింటిదొర బాణాలు జోరుగా విసురుతున్నాడు. ఏతావతా ("ఏతా వాతా" కాదు) ప్రతి పురంలోను ఆ కోపదారి కోపగించింది అనే చర్చయే లేకండా పోయింది." పైన కనపడుతున్న వసంత ఋతువు మనసులలో కూడా చిగురించిందన్నమాట.

—సౌభరి

"అదేవిటి? ఈ సమ్మర్లో రెండుసార్లు మంచినీళ్ళ స్నానం చెయ్యడానికే బోర్ కొట్టేస్తోంది. కొత్తగా యిదేవిటి?" జవాబు కోసం చూడకుండా సర్వర్‌తో టీలు ఆర్డర్ ఇచ్చేశాడు ఆంజనేయులు.

మళ్ళీ ఏదో గుర్తు వచ్చినట్టు విఎమ్‌కే కేసి తిరిగి "రాత్రి హెమింగ్ వే 'వోల్డ్ మేన్ అండ్ ది సీ' చదివేను. ఒకటే తల తిన్నాడు గుండు. ఎవడో ముసలివాడు చేపలు పట్టడానికి వెళతాడు. అంతే. అంతకు తప్పించి మరేం కొత్త విషయం లేదు ఏం చూసి దానికి 'నోబెల్' యిచ్చారో నా కర్థంకాలేదు. అస్సలీ కల్పనా సాహిత్యంలో...." ఆంజనేయులు నిరాఘాటంగా మాట్లాడసాగాడు.

టైంచూసుకున్నాను.రెండూముప్పావు. నాకు ఎంత నిగ్రహించుకుందామన్నా నిముషంలో సగంసేపు మనసు కల్పన మీదకే పోతోంది. 'కల్పనా సాహిత్యం' అంటూ అందుకు తగ్గట్టు ఆంజనేయులు పదేపదే ఆ పేరు ఉచ్చరిస్తూనే వున్నాడు. వస్తానని కల్పన ఎందుకు యింతవరకూ రాలెదు? ఏదైనా అర్జెంటు పని పడిందేమో? కానీ అదేపనిగా ఫోన్ చేసింది గదా. అప్పుడయినా ఆ సంగతి చెప్పి వుండొచ్చుగా? అస్సలు కల్పన కావాలనే చేసిందా యిలా?

"శిల్పం సంగతి కాదుగానీ ఈ మధ్యన వస్తున్న సీరియల్స్‌లో ఈ సస్పెన్స్ మరీ నిరంకుశంగా.హేయంగా రూపొందుతోంది. "వారు చనిపో....' అంటూ అర్ధోక్తిగా ఆపేస్తాడు ఒక సంచికలో. పాఠకులు మరో వారం రోజులు శవజాగారం చేయాలి. ఈ రచయిత పాలబడ్డ పుణ్యానికి ఆ పాత్ర మరో వారం రోజులలా చావు బ్రతుకుల మధ్య అఘోరిస్తూనే వుండాలి" విఎమ్‌కె ఫీలయ్యే అంటున్నాడు.

"నిజం, నిజం!" మధు ఏకీభవించాడు.

రెండు కల్పనా జగత్తుల మధ్య ఊగిస



# సుభాషితాలు

జీవితం సిగరెట్టు లాంటిది. చివరకు మిగిలేది బూడిదే. —బెర్నార్డ్‌షా

* * *

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.

—అబ్రహాం లింకన్

* * *

ఒడ్డునున్న వాళ్ళను వివాహం అనే ఏట్లోకి లాగేవరకూ అందరికీ సందడే. ఆ తరువాత మునిగితే ఎవరికీ పట్టదు.

—రస్కిన్

* * *

ఒక మంచి పని చేసి వూరుకో. దాని బాగోగులు గురించి చర్చించుకోవలసింది ఇతరులు- నీవు కాదు. —పైథాగరస్

* * *

జీవితమనేది ఒక మూర్ఖుడు చెప్పిన అర్థంలేని కథ. —షేక్స్‌పియర్

సేకరణ :

—మొగిలి రమాదేవి. గొల్లప్రోలు

* * * *

పొరపాటు పని చేయలేనివాడు, తన జీవితంలో ఏ పనీ చేయలేడు

—లింకన్

* * *

ఇచ్చి పుచ్చుకొనే ఆనందం దాంపత్యంలో వుంది. దాన్ని మించినది మరొకటి ప్రపంచంలో ఎక్కడా కనిపించదంటే అతిశయోక్తి కాదు. —వాత్స్యాయనుడు.

సేకరణ :

—టి సురేష్‌కుమార్ అమృతలూరు

* * *

అవసరం ఎదురైనప్పుడు ఆదర్శాలు అబద్ధాలవుతాయి. —ఫ్రెడరిక్ నీట్షే

* * *

తన తప్పుకి ప్రతివాడూ పెట్టుకొనే అందమైన పేరు "అనుభవం."

—ఆస్కార్ వైల్డ్

* * *

ప్రతి మంచి ఉద్యమ చరిత్రలోను నాలుగు దశలున్నాయి—ఉదాసీనత, పరిహాసం, వ్యతిరేకత, గౌరవం.

—మహాత్మా గాంధీ

సేకరణ :

—జి. శివశంకరరావు. గొల్లప్రోలు

లాడుతూ నేను వారందరితో కలసి మరోసారి టీ త్రాగాను. టీ త్రాగుతున్నప్పుడు వి యమ్ కె ఓ కవిత చెప్పేడు—

'యిప్పుడు
మనం టీ తాగుతున్నాం
కొద్దిసేపటి తర్వాత
యెవరో వచ్చి కూర్చుంటారు
ఈ మధ్య
కుర్చీలు ఎవర్ని గురించి
ఆలోచిస్తాయ్
..........
పని తీరిపోయాక అగ్గిపుల్ల
పారవేయబడుతోంది
దర్శనం చేసుకునే భక్తుల్లా
పువ్వులు తొలగించబడుతున్నాయ్
యేసు తలుపు తడుతున్నాడు
పదార్థాలన్నీ దాచబడుతున్నాయ్
..........
నిస్వార్థంగా ఆలోచన
ఎలా వుంటుంది
లేదు లేదు యేమీ లేదు
కుర్చీలు ఆలోచించడం లేదు'

బావుందని నేను, మధు అంటూ "ఎవర్రాశార"ని వి.ఎం.కె నడిగాం. ఈమధ్య చిత్తూరు నుంచి ఎవరో ఐదుమంది యువకులు ఓ కవితా సంకలనం వేశారట. ఈ కవిత వ్రాసినతడి పేరు మహమ్మద్ హారిస్.

"యిదేం పొయిట్రీ? నాన్సెన్స్. [illegible] గీత క్రింద గీత పొట్టిగా, పొడుగ్గా [illegible] పొయిట్రీ అవుతుందా? యిల్లాంటి గీతల్ని చూస్తే నాకెలర్జీ. ఐ డోంట్ లైక్ యిట్" ఆంజనేయులు తననిర్ణయం ప్రకటించేశాడు.

మరో అరగంటలో నన్ను మళ్ళీ నా కల్పనా లోకంలోకి వదిలేస్తూ అందరూ బయల్దేరారు. ఆంజనేయులు నా చేతిలోని పుస్తకాన్నొకసారి అసహ్యంగా చూసి, కేర్‌లెస్‌గా ఓ సారి త్రిప్పేసి నా మీదకు పారేశాడు.

"అసలు మీకు బోర్ కొట్టని పుస్తకం ఏమిటి?" నేను కొంచెం తీవ్రంగా అడిగేను.

"మాథమేటిక్స్‌లో 'నల్ సెట్' అని ఒకటుంది. శూన్య సమితి అనొచ్చు. ఉదాహరణకి భూమి మీద నక్షత్రాలు గొడ్రాలి పిల్లలు. అల్లాగే ఆంజనేయులు మెచ్చిన పుస్తకాలు" అంటూ నవ్వేడు మధు.

"ఏమిటి నీ మేథమేటిక్స్ బోర్ మళ్ళీ స్టార్ట్ చేశావ్" ముందు వెళ్ళిన మధు ననుసరించాడు ఆంజనేయులు.

మళ్ళీ ఓసారి టైం చూశాను. నాలుగు పైన నలభై నిముషాలు. వాష్ బేసిన్ దగ్గర ముఖం కడుక్కుని తల దువ్వుకున్నాను. ఆకాశంలో మబ్బులాడుతున్నాయి. చల్లటి గాలి ప్రారంభమైంది. తిరుమల కొండల మీద తుంపరగా వర్షం దిగింది. మరో పది నిముషాలు ఓ మాదిరిగా వర్షం కురిసింది. చల్లని సాయంకాలం, వెచ్చగా త్రాగిన చాయ్, వేసవి మల్లెల వాసన- దూరంగా వినిపిస్తున్న జేసుదాసు పాట — ఒక్క కల్పన సాన్నిధ్యం మినహా సాయంత్రం అద్భుతంగా వుంది. నేను అభిసారికకు 'పుంలింగం'మై హోటల్ డీలక్స్ గుమ్మంలో నిలబడి కల్పన కోసం చూడసాగేను.

కాసేపటికి ఉదయం ఎక్కడికెక్కడో వెళ్ళి వుండిన మా మిత్ర బృందం మళ్ళీ వచ్చి టీ త్రాగసాగారు. నేనూ అన్యమనస్కంగా వారి దగ్గరే కూచొన్నాను. అందరూ వారివారి కష్టాలు వెళ్ళబోసుకోసాగారు.

నాయుడికి ఎక్కువైన ఆఫీస్ వర్క్ బోర్ కొట్టిందట. ఎవడో కోన్‌కిస్కాగాడు చస్తే వాళ్ళ ఆఫీసుకు అనుకోకుండా సెలవుయివ్వడంతో ఏం తోచక నాగరాజుకు తెగ బోరేసిందట. ఈ రోజు ఉదయం పదింటినుంచీ ఐదింటిదాకా అన్ని క్లాసులూ జరిగి లెక్చరర్ సుధాకర్ తల తినేశారట మధ్యాహ్నం క్లాసు ఎగ్గొట్టి సినిమాకెళ్తే, రమేష్‌కు సినిమా సుత్తి కొట్టేసిందట. అప్పుడే మా వూర్నించీ మళ్ళీ వచ్చేసిన రాజశేఖర్‌ను అందర్నీ కొట్టిందే ఇంకా గట్టిగా కొట్టిందట నాకెందుకో వారి మాటలు వింటుంటే మరో పదినిమిషాల్లో నీరసంవచ్చేట్టయింది. మానవజాతి ప్రస్థానం పట్లనే అపనమ్మకం ఏర్పడే ప్రమాదం ఎదురైంది.

ఇంతలో రాజశేఖర్ "ఎవరో అమ్మాయి ఇటువైపే చూస్తోంది చూడు" అన్నాడు. తలతిప్పి చూశాను.

కల్పన!

'ఇక ఈ సమ్మర్లో వర్షంరాదు' అనుకున్నప్పుడు తిరుపతిలో కురిసిన వర్షంలా, నిర్జీవమైన వాహనాల మధ్యకీ, భవంతుల మధ్యకీ నందనవనంలాంటి వుమెన్స్ కాలేజీ నుంచి నడిచివచ్చిన గుల్ మొహర్ చెట్టులా, చల్లని సాయంత్రంలా, వెచ్చని తేనీరులా, మల్లెల వాసనలా, జేసుదాసు పాటలా—

డీలక్స్ హోటల్ గుమ్మం మెట్ల మీద కల్పన!

ఇంకో పది నిముషాల్లో నేను మా వూరి కెళ్ళే లాస్ట్ ట్రైన్ క్యాచ్ చేయవలసి వుండగా అదను తప్పిన వానలా ఎదురుగా కల్పన!

కల్పన చెమట తుడుచుకుంటున్న రిక్షా వాడికి డబ్బులిస్తోంది. "ఎల్లాగూ లేట్ అయ్యిందిగా! హాయిగా నడిచి వచ్చుండ రాదూ" అన్నాను.

"అమ్మో! అంత దూరమే! నాకు తెగ బోర్ బాబూ!" అని మళ్ళీ తనే "సారీ! లేట య్యింది. ఫస్ట్ షోకెళ్దామేం? ఈ రోజు టికి ఇంటికి రానని మీ యింటికి చెప్పి పంపు. నన్ను మా అంకుల్ వాళ్ళింట్లో దింపి. నువ్వు యూనివర్శిటీ హాస్టల్లో మీ ఫ్రెండు రూంకెళ్ళుదువుగాని. సారీ. నీకు ట్రబులిస్తున్నాను. ఏంచెయ్యను: మా మామగారింట్లో ఎవరో గెస్ట్స్ వచ్చి ఒకటే— కొట్టేశారు" సంజాయిషీ యిస్తూ అంది కల్పన.

ఓ క్షణం ఆలోచించి సజావైన కారణం లేకుండా తిరుపతిలో ఆగిపోతే మా యింట్లో పెట్టే చీవాట్లకు కూడా సిద్ధపడి. అలాగే నన్నాను.


ఆ సంగతి చెప్పిరావడానికి మళ్ళీ మా మిత్రుల దగ్గరికెళ్ళాను. వారందరి యక్ష ప్రశ్నలకూ జవాబిచ్చేటప్పటికి అయిదారు నిముషాలు పట్టింది.

మళ్ళీ నేను దగ్గరకు వెళ్ళేసరికి కల్పన తెగ చిరాకుపడిపోతోంది.

"ఎంతసేపని వెయిట్ చెయ్యడం? మహాపెద్ద నీకు గాకపోతే మరెవరికీ ఫ్రెండ్స్ లేనట్టు తెగ— కొట్టించావ్" చీకాకుపడిపోసాగింది కల్పన.

ఉదయం నుంచీ దాదాపు తనకోసం ఎనిమిది గంటలు వేచిచూచిన నాకు ఒక్కసారిగా కోపం కట్టలు త్రెంచుకుంది.

"సారీ కల్పనా. నువ్విలా యిక్కడ నిలబడే వుండగా లేట్ చెయ్యడం నిజ్జంగా నా తప్పే! కానీ నాకొక సంగతి మాత్రం అర్థంకాకుండా వుంది. ఈ 'బోర్ మహా రాక్షసి' ఒక్కటే మన ప్రపంచాన్నంతా ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలిస్తున్నట్టుగా వుంది. ఏమిటి నీ బోర్? కాలేజీలో పాఠాలు వినడం బోర్! క్లాసులు ఎగ్గొట్టి సినిమా చూడడం బోర్! ఆఫీసు పనిచేస్తే బోర్. సెలవు యిస్తే బోర్! ఇంట్లో వుండడం బోర్! వీధిలో నడవడం బోర్! సాయంత్రం కాస్సేపు హాయిగా వాహ్యాళి కెళ్ళడం బోర్! పదిమందితో కలసి ఏదైనా కాస్త సీరియస్‌గా చర్చించడం బోర్! రాజకీయాలు బోరు! సాహిత్యం బోరు! క్రీడలు బోరు! నింపాదిగా నడవడం




బోరు! నిలిచి ఆలోచించడం బోరు! ప్రశాంతంగా ఎక్కడైనా పది నిముషాలు గడపడమంటే ఓరించలేని భయంకరమైన మహా చెడ్డ బోరు! అదికాదు కల్పనా- నువ్వు తిరుపతినుంచీ విజయవాడ కెళ్ళడానికి తిరుమలా ఎక్స్‌ప్రెస్ ఎక్కావనుకో. ఎక్కిన క్షణంలోనే విజయవాడ వచ్చేస్తే యింత దూరం వెళ్ళే అనుభవం నీకక్కరలేదా? విజయవాడకూ.తిరుపతికీ మధ్యగల దూరానికొక అస్తిత్వం అవసరంలేదా? అనుకున్నది తక్షణంలో జరిగిపోతేజీవితం పూర్తవడానికి ఒక సెకను కూడా అవసరం లేదు. ఏ జీవితానికైనా చివరవున్నదిమృత్యువే.కాదన్ను. కానీ జీవితలక్ష్యం మరణం కాదు. "లాంగ్ ఫెలో" సామ్ ఆఫ్ లైఫ్ చదువు. తెలుస్తుంది-జీవితం అంటే గమ్యంకాదు.గమ్యం కోసం చేసే ప్రయాణం.

"ఇంతకీ ఏమిటి నీ బోర్?మా నాన్నగారు అంటూంటారు-ఓ ముప్ఫై ఏళ్ళక్రితం ఈ మాట అంతగా విన్పించేది కాదట. ఏమిటీ తరాన్ని పీడిస్తున్న బోర్ పిశాచం? నీకే పనిమీదా శ్రద్ధ.ఆసక్తి లేకపోవడం నీబోర్! నీకే పనిమీదా అభిరుచి. ఎందులోనూ నిమ




ఘుమ ఘుమలాడే కమ్మని
వంటలకు చక్కటి
రుచి కొరకు వంట నూనె
స్వచ్ఛమైన. పరిశుద్ధమైన జ్యోతి డబల్ రిఫైండ్ వేరుశనగనూనె. మీ వంటఇంటిని విడిచివెళ్ళని శాశ్వత అతిథి. మంచి వంటలు ఉన్నంతకాలం మకాం వేస్తుంది. జ్యోతి 15.5 కేజీలలోనే కాక, మీరు కోరుకున్న సైజులలో 4 కేజీలు, 2 కేజీ లలో కూడా లభిస్తుంది.
JYOTI
DOUBLE REFINED
GROUNDNUT OIL
పసందైన వంటలకు చక్కటి నూనె
తయారు చేయువారు: ఆంధ్ర ఆయిల్ రిఫైనరీ. ప్రా. కాంతిబ్రదర్స్, కర్నూలు-518 001.
FDS AOR/229/82

గన్నత లేకపోవడం నీబోర్! అస్సలు పని ప్రారంభించకముందే ఫలితంకోసం ఎదురు చూడ్డం నీ బోర్! అయితే మనిషి కెప్పుడూ విసుగు కల్గదనీ. కల్గకూడదనీ నేను చెప్పడం లేదు. ఉదాహరణకు పదేళ్ళుగా ఉద్యోగంరాని నిరుద్యోగికి జీవితంలో విసుగు కల్గడంలో తప్పులేదు. కానీ నేను చెప్పేది-పనిఅంటే కేవలం ఏప్రభుత్వ నౌఖరీ కానక్కరలేదు. ఒక పుస్తకం చదవడం. ఒక మిత్రునితో మాట్లాడ్డం. షికారు కెళ్ళడం—ఇలాంటి పనులు కూడా బోర్ అనేవాళ్ళనేమనాలి? సమాజం లోప రహితంగా వుందని నేను చెప్పడం లేదు. కానీ మనమందరం కర్తవ్యం నుంచీ కప్పదాటు వేస్తున్నామని మాత్రం చెప్పగలను. 'బోర్' అనే పేరుతో ప్రస్తుతం నుంచీ పారిపోతున్నాం అని మాత్రం చెప్పగలను."

మాట్లాడి మాట్లాడి అలసిపోయి కల్పన కేసి చూశాను. తదేకంగా నాకేసే మంత్రముగ్ధలా చూస్తోంది కల్పన. హతాశుడినై "ఏం? అర్థమైందా?" అన్నాను.

"నీవేం చెబుతున్నావో నేను వినడం లేదు నువ్వలా మాట్లాడుతూ వుంటే నేను నీకేసే చూస్తూ అలా వుండిపోగలను. ఎంతో అమాయకంగా కన్పించే నీవు ఇన్ని విషయాలు మాట్లాడుతూ వుంటే నాకు అంతా యింతా అని చెప్పలేనంత ముద్దుగా వుంది" అంది కల్పన.




ఐతే నేను చెప్పే మాటల్లోని అంతరార్థం తనకనవసరం అన్నమాట! బాల వ్యాకరణం సూత్రాలు చెప్పినా, ఆర్గానిక్ కెమిస్ట్రీ ఫార్ములాలు చెప్పినా, సర్రియలిస్టిక్ పొయిట్రీ చెప్పినా యింతే యింట్రెస్టు నటిస్తూ వినగలదన్నమాట! ఇంత సేపు నేను అమితంగా ఫీలై మాట్లాడిందంతా గాల్లోనే పోయిందన్నమాట- నాకు కల్పన మీద మళ్ళీ కోపం వచ్చింది.

చెంపకు చేయి ఆనించి నవ్వుతూ చూస్తోంది కల్పన.

'పోనీలే. కనీసం బోర్ అనలేదు, అంతే చాలు' అనుకొని నేనూ నవ్వేశాను.

హోటెల్ డీలక్సు ముందు రద్దీ పెరుగుతోంది. "జయశ్యాం"లో ఏదో తమిళ సినిమా వుంది. వెళ్దామంది కల్పన.

"మధ్యాహ్నం మా ఫ్రెండొకడు దాన్ని చూసొచ్చాడు. వాడికిలాగే నీకు కూడా అది కొడ్తుందేమో" అన్నాను వెటకారంగా.

"నువ్వు ప్రక్కనుండగా నేను ఏసినిమా నైనా కాదు, తెల్లని వెండి తెరను చూస్తూ కూడా మూడు గంటలు గడిపేయగలను" నవ్వుతూ అంది కల్పన.

"ధన్యుడిని" అన్నాను.



ఇటీవల రంగప్రవేశంచేసి రవీంద్రభారతిలో నాట్యం చేసిన శ్రీ ఆనందశంకర్ శిష్యురాలు చిరంజీవి మాదిరెడ్డి మమత

